

19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,28 జనవరి 2026

8 పేజీలు


## లక్ష్యాలు పూర్తి చేయని కాంట్రాక్టర్లను

# ఉపేక్షించేది లేదు

- అధికారులు,సిబ్బందిపై మంత్రి పార్థసారథి ఆగ్రహం

- మార్చి నెలాఖరులోపు పనులు పూర్తి చేయాలని ఆదేశం



**నూజివీడుమేజర్‌న్యూస్:** నూజివీడు నియోజకవర్గంలో డ్రైనేజి, త్రాగునీరు, సిసి, రోడ్లు ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై నూజివీడు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర గృహ నిర్మాణ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్ని పనులు పూర్తయ్యాయి,ఎక్కడెక్కడ పనులు జరుతున్నాయని మున్సిపల్‌అసిస్టెంట్ ఇంజనీరు వంశీని, నియోజకవర్గంలోని నాలుగుమండలాల ఇంజనీర్స్ ఇతర అధికారులను ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెప్పడంతో అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేస్తూ మార్చి నెలాఖరు లోపు మీరు చేపట్టిన పనులు పూర్తికాని పక్షంలో చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జరిగిన రూ. 15కోట్ల పనుల వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న రూ. 5కోట్ల పనులు సెంటర్ లైటింగ్, స్మశాన అభివృద్ధి, ప్రహరీ గోడ అదనపు షెడ్, మరియు రోడ్ల వెడల్పు, రాజీవ్ సుర్కిల్, పెద్ద గాంధీ సెంటర్,ఇతర ప్రధాన రహదారులు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పనులు మొదలు పెట్టి సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వచ్చే వేసవికి త్రాగునీరు సమస్య తలెత్తకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని, పైపు లైన్ లీకేజీ 30 చోట్ల మార్చి నెల ఆఖరికి పూర్తి చేసి ప్రజలకు త్రాగునీరు సమస్య లేకుండా

- తరువాయి 2లో..

## ఇంట్లోకి దూసుకొచ్చిన బుల్లెట్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** నరసాపురంలో వశిష్ఠ గోదావరి తీరంలో తుపాకీ తూటా కలకలం రేపింది. స్థానిక వైఎన్ కళాశాల మైదానంలో ఎన్‌సిసి ఫైరింగ్ ప్రాక్టీస్ జరుగుతుండగా గురితప్పిన ఓతూటా సమీపంలోని కోపనాతి రాముఅనేవ్యక్తి నివాసంలోకి దూసుకువెళ్లింది. ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఎలాంటి ప్రమాదం జరగకపోయినప్పటికీ, జనావాసాల మధ్య ఫైరింగ్ నిర్వహించడంపట్ల ఇంటియజమాని,స్థానికులుఆందోళన వ్యక్తం చేశారు.

## గుప్త నిధుల తవ్వకాల్లో ముగ్గురిపై బైండోవర్ కేసులు

**చాట్రాయి,మేజర్‌న్యూస్:** మండలంపోలవరం గ్రామంలో గుప్త నిధుల కోసం సొంతింటిలో భారీ గొయ్యి తవ్విన కేసులో ముగ్గురు వ్యక్తు లపై బైండోవర్ చేసినట్లు ఎస్సై డి.రామకృష్ణ తెలిపారు. షేక్ షబ్బీర్కు సహకరించిన వీరంకి చెన్న కేశవులు, షేక్ కరిముల్లాపై కేసు నమోదు చేసి సోమవారం ఉప తహసీల్దారు సునీల్ ఎదుట హాజరుపర్చారు. ఇకపైఇలాంటిఘటనలకుపాల్పడరాదని, ప్రజలను భయాం దోళనలకు గురి చేసేలాచేస్తే చర్యలుతీవ్రంగాఉంటాయని ఆయన హెచ్చరించారు.

## పేదల వైద్యానికి ప్రభుత్వం ఆర్థిక భరోసా

- డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు

**ఉండి,మేజర్‌న్యూస్:** పేదల వైద్యానికి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించడమే సీఎం రిలీఫ్ ఫండ్ ముఖ్య ఉద్దేశమని డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరిరఘురామకృష్ణంరాజు అన్నారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో 31మందికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 14లక్షల40వేల రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈసందర్భంగా రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ ఆర్థికంగా వెనకబడిన పేదలు వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో

- తరువాయి 2లో..



## తెలుగుదేశం శిక్షణా తరగతుల్లో ఎమ్మెల్యే బడేటి,జిల్లా నేతలు





**మంగళగిరి/ఏలూరు,మేజర్‌న్యూస్ :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నందు జరిగిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్సులు, కార్యవర్గ సభ్యుల శిక్షణా తరగతులకు నుండి పలువురు ముఖ్యులు హాజరయ్యారు. ఏలూరుజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, శాసనసభ్యులు బడేటిరాధాకృష్ణయ్య(చంటి), జిల్లా మీడియా కోఆర్డినేటర్ చల్లా వెంకటసత్య వరప్రసాద్‌రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే పనులు వేగవంతం చేయాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పనులు వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం యూనిఫైడ్ ఫామిలీ సర్వే, సచివాలయాల పనితీరుపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిలాల్లోని సచివాలయాలు పరిధిలోని ప్రతీ కుటుంబానికి సంబంధించి వివరాలను యూనిఫైడ్ ఫామిలీ సర్వే యాప్‌లో పొందుపరచాలన్నారు. సచివాలయ సిబ్బంది వారికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు సర్వే పూర్తిచేయాలన్నారు. సర్వే పనులలో వెనుకబడిన మండలాలు, పురపాలక సంఘాలకు సంబంధించి సంబంధిత ఎంపిడిఓ లు, పురపాలక సంఘ కమిషనర్లు వారి పరిధిలోని సచివాలయసిబ్బందిరోజూవారీ లక్ష్యాలను సాధించేలా పర్య వేక్షించాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతీ రోజు ముఖఆధారిత హాజరు తప్పనిసరిగా వేయాలని, క్షేత్రస్థాయిలో సర్వేకి వెళ్లిన సమయంలో కూడా ఆన్లైన్ హాజరు వేయాలన్నారు. యూనిఫైడ్ ఫామిలీ సర్వే లక్ష్యాలను సాధించినసిబ్బందిపైచర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా పరిషత్ సీఈఓ, ఎంపిడిఓలు, పురపాలక, నగరపాలకసంస్థల కమిషనర్లు పాల్గొన్నారు.

## వేగవంతంగాపిఎం ఆదర్శ గ్రామ యోజన పథకం పనులు

- గూగుల్ మీట్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్ నాగరాణి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం ప్రధానమంత్రిఆదర్శ గ్రామయోజన పథకం కింద జరుగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10 మండలాలలో 144 పనులు మంజూరు కాగా ఇంతవరకు 27 పనులు మాత్రమే పూర్తయ్యాయని, 63పనులు పురోగతిలో ఉన్నాయని, ఇంకను 54 పనులు ప్రారం భంచవలసిఉందన్నారు. ఎస్సీవర్గాలఅభివృద్ధి,సమగ్ర గ్రామీణ వికాసమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఆదర్శగ్రామయోజన పథకం కింద జిల్లాలోని ఎంపికచేసిన గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా వేగవంతం చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ జనాభా అధికంగా ఉన్న గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం ఈపథక ప్రధాన ఉద్దేశమన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరం

- తరువాయి 2లో..

# పారిశుద్ధ్య పనులపై జడ్పి చైర్‌పర్సన్ సమీక్ష





**– అధికారుల గైర్హాజరుపై పద్మశ్రీ అసహనం**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన జిల్లా పరిధిలో పనిచేస్తున్న డివిఎల్‌పిఓ ,శానిటేషన్ విభాగ సిబ్బందితో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పశ్చిమ గోదావరి ,తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన డిపిఓ హాజరు కాకపోవడం పట్ల చైర్‌పర్సన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు సంబంధించిన అత్యంత కీలకమైన పారిశుధ్య, పరిశుభ్రత అంశాలపై నిర్వహించిన ఈ సమీక్ష సమావేశానికి బాధ్యతాయుతంగా హాజరు కావాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, అధికారులంతా విధి బాధ్యతల పట్ల మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా డిపిఓ ఏలూరు వారు జిల్లాలో చేపట్టాల్సిన శానిటేషన్,చెత్త ప్రాసెసింగ్ కార్యక్రమాలకు సంబంధించి ఇప్పటికే సిద్ధం చేశామని సమావేశంలో తెలియజేశారు. పనులను వేగవంతంగా ప్రారంభించి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని చైర్‌పర్సన్ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని మూడు జిల్లాలకు చెందిన వివిధ గ్రామాలలో శానిటేషన్ రంగంలో ఉన్న లోపాలు,చెత్త డంపింగ్, అక్రమ వ్యర్థాల నిల్వలు, పారిశుధ్య లోపాలు తదితర అంశాలను స్పష్టంగా చూపించే వీడియోలను ప్రదర్శించారు. ఈ వీడియోలను వీక్షించిన అనంతరం సంబంధిత అధికారులు పరిస్థితి తీవ్రతను గుర్తించి, వెంటనే తగిన చర్యలు చేపట్టి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని చైర్‌పర్సన్‌కి హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ జవశీ వీ శ్రీహరి,ఏలూరు డివిఎల్‌పిఓ కొడాలి అనురాధ,డిపిఓ శానిటేషన్ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.

# అమరావతికి జీవం పోద్దాం - రూ.116 సహాయం చేద్దాం





**– డా. అంబుల మనోజ్ ఆయన కుమార్తె వైష్ణవిని అభినందించిన ఎమ్మెల్యే డా.కామినేని**

**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** అమరావతి బ్రాండ్ అంబాసిడర్ వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి పిలుపుమేరకు ఆమె తండ్రి ప్రముఖ వైద్యుడు అంబుల మనోజ్ ఆధ్వర్యంలో ముదినేపల్లి మండలం వడాలి లోని శ్రీ పూరి జగన్నాథ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం రాష్ట్ర రాజధాని అమరావతికి జీవం పోద్దాం 116 సహాయం చేద్దాం కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమరావతి రాజధాని లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని 116 రూపాయలు సహాయం చేసే ఆలోచన వైద్య విద్యార్థిని అంబులె వైష్ణవికి రావడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ రాష్ట్ర రాజధాని కోసం 116 రూపాయలు విరాళం అందించారు. దేవస్థానం ఈవో సింగనపల్లి శ్రీనివాస్ మరికొందరు గ్రామస్తులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి 116 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వైద్యుడు అంబుల మనోజ్ దాతల కాళ్లు కడిగి పాదాభిషేకం నిర్వహించి ఘనంగా సన్మానించారు.

# కరాటేతో విద్యార్థులలో ఆత్మవిశ్వాసం





భీమడోలు,మేజర్ న్యూస్ : కరాటేతో నేర్చుకోవడం వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ఎక్సైజ్ శాఖ సి.ఐ.ఎన్. కళ్యాణి అన్నారు. భీమడోలు లోని కాట్రగడ్డ కళ్యాణమండపం వేదికగా మంగళవారం 'జపాన్ షాటోకాన్–డు–కన్నిన్ జు' ఎ.పి.చీఫ్ ఎం.సతీష్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పూర్తి చేసుకున్న, భీమడోలు పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు బెల్టు ప్రధానం, షీల్డ్ బహుకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎక్సైజ్ సి.ఐ చ కరాటే నేర్చుకున్న విద్యార్థులకు వారి స్థాయిలవారీగా ఎల్లో,బ్లూ, పర్పుల్ ,బ్రౌన్ బెల్టుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎక్సైజ్ సి.ఐ.మాట్లాడుతూ ,ప్రస్తుతం నిర్వహించిన కరాటే శిక్షణ కార్యక్రమాల్లో విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమని,వీరిని ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న భీమడోలు ఫైర్ ఆఫీసర్ వి.రవికుమార్ మాట్లాడుతూ, కరాటేను నేర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో ధైర్య సాహసాలు అలవడతాయని తెలిపారు.మరొక అతిథి మాధురి కళాశాల ఇంచార్జ్ పెనుమూడి బాలు మాట్లాడుతూ ఇంకనూ కొనసాగుతున్న కరాటే శిక్షణ తరగతుల సేవలను భీమడోలు పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు వినియోగించు కోవాలని సూచించారు.కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ రాక్ రమేష్,ఎక్సైజ్ శాఖ భీమడోలు ఎస్సై స్వామి పాల్గొన్నారు.

## లక్ష్యాలు పూర్తి చేయని కాంట్రాక్టర్లను ఉపేక్షించేది లేదు

మొదటిపేజి తరువాయి

పనులు పూర్తిచేయాలని,వాటర్ ట్యాంకర్లు ద్వారా త్రాగునీరు అందించా లన్నారు. నూజివీడు రూరల్లో ప్రారంభించిన డ్రైనేజి, సి,సి,రోడ్లు, జలజీవన్ మిషన్ పనులు త్రాగునీరు, బోర్లు, కుళాయి పనులుఫిబ్రవరి 15లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఆగిరిపల్లి మండలంలోని ప్రారంభించిన డ్రైనేజి,త్రాగునీరు, పైపు లైన్,బోర్లు ,సి,సి, రోడ్లు,త్వరలో పూర్తిచేయాలన్నారు. చెక్కపల్లి, ఎల్లాపురం,చిన బోయినపల్లి గ్రామాలలో పనులు త్వరలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, నాయకులు అధికారులకు ఆదేశించారు. చాట్రాయి మండలంలో జరుగు తున్న అభివృద్ధి పనులకు అదనంగా రూ.6లక్షలు మంజూరు చేసి మర్చిలోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ ములో ప్రారంభించిన అభివృద్ధి పనులు, డ్రైనేజి, త్రాగునీరు, సి,సి,రోడ్లు, జే, జే, ఎమ్, పనులు నిర్దేశించిన ఆదేశించిన సమయానికి ,పూర్తి చేయాలన్నారు.ఆగిరిపల్లిలో జరుగు పనులు,మండలంలో జరుగు పనులు శానిటేషన్, డ్రైనేజి, పైప్ లైన్, సి, సి, రోడ్ల పనులు ఫిబ్రవరి 15 లోపు పూర్తి చేయాలని,ముసునూరు మండలంలో జరుగు ఆర్,డబ్ల్యూ ఎస్,డ్రైనేజి, సి,సి,రోడ్లు పనులు త్వరలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.నూజివీడు మండలంలో సుంకోళ్లు, మీర్జాపురం,జంగంగూడెం, కంద్రిక, గొల్లగూడెం జరుగుతున్న డ్రైనేజి, పైపు, బోర్లు, జే, జే, ఎమ్,పనుల ప్రగతిపై అరా తీసి త్వరలో పూర్తి చేయమని ఆదేశించారు.సమావేశంలో నియోజకవర్గ స్థాయి అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి ప్రభుత్వం ఆర్థిక భరోసా

మొదటిపేజి తరువాయి

ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చులకు డబ్బులు లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే ఆర్థిక భరోసాను వైద్య ఖర్చులకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు అందుకున్న ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆయన వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## వేగవంతంగాపిఎం ఆదర్శ గ్రామ యోజన పథకం పనులు

మొదటిపేజి తరువాయి

అన్నారు. ఇంకను ప్రారంభించని పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్, సాంఘిక సంక్షేమశాఖ అధికారులను ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ గూగుల్ మీట్ లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఎన్‌వి అరుణ కుమారి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీవోలు, తదితరలు పాల్గొన్నారు.

## రావిపాడులో ఉచిత పశు ఆరోగ్య శిబిరం



**పోడూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం- పశు సంవర్ధ శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాల కార్యక్రమం పోడూరు మండలం రావిపాడు గ్రామంలో డీసీ ఛైర్మెన్ పెన్మత్స రామభద్ర రాజు మంగళవారం పశు వైద్య శిబిరాలు ప్రారంబించారు. ఇందులో భాగంగా డీసీ చైర్మల్ రైతులు పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకొని తమ పశువులకు తగిన చికత్స అందెలా రైతులు సహకరించాలని కోరారు .ఈ కార్యశ్రమంలో మండల పశువైద్రధికారి. 2 ఎస్. మహష్, శ్రీనివాసు, బాబు, మనిషా, విజయ్,సుబ్బారావు, పశు వైద్య సిబ్బంది,అధికారులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె.రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

# బ్యాంక్‌లకు 5 రోజుల పనిదినాలు అమలు చేయాలి









**– సమ్మె జయప్రదం : యుఎఫ్‌బియు నేతల వెల్లడి**

**ఏలూరు,మేజర్ న్యూస్:** వారానికి ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఏలూరులో బ్యాంకు ఉద్యోగుల సమ్మె జరిగింది. యునైటెడ్ ఫారమ్స్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా తలపెట్టిన ప్రభుత్వ బ్యాంకు ఉద్యోగుల సమ్మె ఏలూరులో మంగళవారం జయప్రదం అయిందని యుఎఫ్‌బియు జిల్లా కన్వీనర్ కాళే శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఉదయం ఆర్‌ఆర్ పేట శ్రీనివాస్ థియేటర్ రోడ్డు లో గల యూనియన్ బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్ద ఏలూరులోని బ్యాంకు ఉద్యోగులు అందరూ తమ విధులను బహిష్కరించి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాళే శ్రీనివాసరావు, రీజనల్ సెక్రటరీ విమల్ లు మాట్లాడుతూ వారానికి ఐదు రోజులు మాత్రమే పని దినాలుగా గుర్తించి, శని, ఆదివారాలు సెలవులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2023 డిసెంబర్ 7 ,2024 మార్చి 8 తేదీలలో ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్‌తో కుదిరిన ఒప్పందాలు అమలు చేయాలనిడిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి పి కిషోర్,ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు సందర్శించి మద్దతు తెలిపారు. రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కె.జె సత్యనారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి డిఎన్‌వీడి ప్రసాద్,ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఐవి సుధాకర్, తదితరులు మద్దతు తెలిపారు. ఈధర్నా కార్యక్రమానికి ఖళీదీఖ నాయకులు వంకినేని కిషోర్ కుమార్, వి.నారాయణ రావు,ఎస్ శ్రీనివాసరావు, ఎన్ లక్ష్మణ్ ,ఏపీ గ్రామీణ బ్యాంక్ నాయకులు కిరణ్ తదితరులు నాయకత్వం వహించారు.

# పార్లమెంట్ సమావేశాల్లో అసెంబ్లీ సీట్లు పెంపు అంశం ప్రస్తావించాలి



**రాజమండ్రి /ఏలూరు,మేజర్ న్యూస్:** ఈనెల 28వ తేదీ నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఏపీ పునర్విభజన చట్ట ప్రకారం తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ సీట్లు పెంపు అంశం ప్రస్తావించాలని, తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్,జాతీయ సీనియర్ దళిత నేత డాక్టర్ పొలిమేర హరికృష్ణ డిమాండ్ చేశారు రాజమహేంద్రవరం దివాన్ చెరువు ప్రాంతంలో సమితి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించినట్లు హరికృష్ణ మంగళవారం స్థానిక సంఘ కార్యాలయం లో వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ విభజన చట్టంలో తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు10 సంవత్సరంలలోపు పెంచుకోవచ్చని పేర్కొనబడిందని,కానీ ఇప్పటికి 12 సంవత్సరాలు పూర్తి అవుతున్నాయని వెంటనే ఈ ప్రక్రియను ప్రారంభించాలని అన్నారు ,ఏపీ అసెంబ్లీ175 సీట్లకు గాను 225, అందులో ఎస్సీ ఎస్టీలకు 50 సీట్లు కేటాయించబడతాయన్నారు, అసెంబ్లీ సీట్లు పునర్విభజన వల్ల భౌగోళిక మార్పులు చేర్పులు జరిగి, నూతన అసెంబ్లీ ఏర్పడడం వల్ల నిధులు విధులు అయాప్రాంతలలో మరింత అభివృద్ధిని చూస్తామని అన్నారు, తెలుగు రాష్ట్రాల్లో మరొక సంక్రాంతి,సమ్మక్క సారక్కలా పండుగల వాతావరణం నెలకొంటుందని అన్నారు,ఏపీ తెలంగాణలో అసెంబ్లీ సీట్లు ప్రక్రియలు వెంటనే ప్రారంభించి,2029 లో జరిగే సార్వత్రిక ఎన్నికల సమయానికి ఏపీలో 225,తెలంగాణలో 153 సీట్లకు ఎన్నికలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలను,వివిధ రాజకీయ పార్టీల పెద్దలను కోరుతున్నట్లు చెప్పారు.

ఈ సమావేశంలో సమితి రాష్ట్ర నాయకులు కత్తి శ్రీనివాసరావు, గొల్లమందల శ్రీనివాసరావు బొబ్బర ఎలిషా, సిర్ర రాజేంద్రప్రసాద్, చప్పిడి గంగాధర్ రావు నక్క శివాజీ,దొండపాటి బాలు తదితరులు

# విద్యుత్తు మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి





**ఏలూరు,మేజర్ న్యూస్:** విద్యుత్తు మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు అమలు చేయాలని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ కి ఏఐటియుసి నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంగళవారం ఉదయం ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి పి కిషోర్, ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో మీటర్ రీడర్స్‌గా నాలుగు వేల మంది పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారని అన్నారు.

గత 25 సంవత్సరాలుగా విద్యుత్తు మీటర్ రీడర్స్ గా సేవలు అందిస్తున్నారని తెలిపారు. మీటర్ రీడర్స్‌కు విద్యుత్ శాఖలో వారి అర్హతను బట్టి షిఫ్ట్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్లు బ్రేక్ డౌన్ గ్యాంగ్, వాచ్మెన్ లుగా ఉపాధి కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీని ఇచ్చారు. అనంతరం ఏపీ విద్యుత్తు మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓ. శ్రీనివాసరావు, నాయకులు జి.దుర్గారావు, మల్లేశ్వరరావు విద్యుత్ శాఖ జిల్లా సూపరిండెంట్ సాల్మన్ రాజుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ పై అధికారుల దృష్టికి సమస్యని తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలోఏపీ విద్యుత్తు మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు మురళీ బాబు, నాగేశ్వరావు సూరిబాబు, ప్రసాద్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 29,1 తేదీలలో గుంటూరులో ఏ.ఐ.కె.ఎస్.జాతీయ కౌన్సిల్ సమావేశాలు



**భీమడోలు,మేజర్ న్యూస్:** గుంటూరులో ఈనెల 29వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు కొనసాగే అఖిల భారత కిసాన్ సభ (ఎ.ఐ.కె.ఎస్. )జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని,ఎ.పి. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ కోరారు. కార్యక్రమ సన్నాహాలలో భాగంగా ఆయన మంగళవారం భీమడోలు మండలంలో పర్యటించారు. రైతులతో మమేకమయ్యారు. అనంతరం పూళ్ళ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ఎ.పి. కౌలు రైతు సంఘం జిల్లా సహ సమన్వయకర్త వెజ్జు రామచంద్ర మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయం నష్టాల్లో కొనసాగుతుందని, ఈ నేపథ్యంలో అమలవుతున్న వ్యవసాయ కార్పొరేటరీ కరుణ విధానాలు వల్ల మరింత సంక్షోభంలో కూరుకుపోతుందని ఆందోళన వ్యక్తపరిచారు. ఢిల్లీ రైతు ఉద్యమం వల్ల మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్లచట్టాలను రద్దుచేసినప్పటికీ, దాని ప్రభావం ఇప్పటికీ పోలేదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరకు గ్యారంటీ హామీ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు ఎం శివశంకర్,ఎ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్‌కు అవార్డు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏపీ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ప్రధాన కార్యాలయం, మంగళగిరి వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఎక్సైజ్ కమిషనర్,ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ,చామకూరి శ్రీధర్,కమిషనర్, ప్రొహిబిషన్ ,ఎక్సైజ్, పాలకొల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్‌కు అవార్డు అందజేశారు,అడిషనల్ కమీషనర్ దేవ కుమార్‌కి,డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ ప్రభు కుమార్ కి, జిల్లా ఎక్సైజ్ అధికారి ప్రసాద్ రెడ్డి కి సీఐ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు,

## అభయారణ్యం వైపు పెద్ద పులి అడుగులు



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్** గత మూడు రోజులుగా కొయ్యలగూడెం మండలం దిప్పకాయలపాడు ప్రాంతవాసులను హడలెత్తించిన పెద్దపులి సోమవారం సాయంత్రం తలదాచుకున్న పొలాల్లోంచి బయటపడింది. కన్నాపురం–పోలవరం జాతీయ రహదారిని దాటి, బుట్టాయగూడెం మండలం లంకపల్లి గిరిజన గ్రామం వైపు నడచి వెళ్ళినట్లు పులి పాదముద్రలను అటవీ శాఖ అధికారులు మంగళవారం ఉదయం గుర్తించారు.

లంకపల్లి అటవీ ప్రాంతం నుంచి పాపికొండల అభయారణ్యం వైపు అది వెళ్ళే అవకాశం ఉన్నట్లు వారు భావిస్తున్నారు కానీ,పులి అభయారణ్యం వైపు వెళుతుందా లేక దట్టమైన అటవీ ప్రాంతం ద్వారా బుట్టాయగూడెం వైపు పయనించి,తిరిగి తెలంగాణ రాష్ట్ర అడవుల వైపు వెళుతుందా అనేది అంతుబట్టడం లేదు. అధికారులు మాత్రం అభయారణ్యం వైపు వెళుతుందని భావిస్తున్నారు. సోమవారం రాత్రి పులి ఏ మార్గంలో ఏ గ్రామాల మీదుగా రోడ్డు దాటిందనేది అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది. కొయ్యలగూడెం మండలం మంగపతిదేవిపేట గ్రామ సమీపంలో పులి పాదముద్రలు చూచినట్లు గ్రామస్థులు తెలిపారు. కానీ, అది ధృవీకరించవలసిన ఆధారంగా మాత్రం కనిపించడంలేదు. పులిఏమార్గంలో వెళ్ళినప్పటికీ, భయాందోళనతో గడిపిన మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు





**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**పెదవేగి,మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఇతర అనారోగ్య కారణాల వల్ల బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అన్ని విధాల అండగా నిలుస్తున్నామని' ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. నియోజకవర్గంలో పలు అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నిత్యం బాధిత కుటుంబాలకు అందచేస్తున్నారు. మంగళవారం ఉదయం దుగ్గిరాల్లోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పెదవేగి మండలం గార్లమడుగు గ్రామానికి చెందిన బలుసు రోజాకి మంజూరైన రూ.70 వేల రూపాయల చెక్కును ,గార్లమడుగు గ్రామానికి చెందిన కన్నిగంటి హరినాథ్ బాబుకి మంజురైన రూ.41,084 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి వారంతా కృతజ్ఞతలు తెలిపారు.

పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు ఎమ్మెల్యే చింతమనేనిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను పలు ఆహ్వాన పత్రికలను అందించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలనుంచి వచ్చిన ప్రజల నుంచి వినతుల స్వీకరించిన ఎమ్మెల్యే సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## మండల పరిషత్ ఆదాయ,వ్యయాలపై సమాచార హక్కు ద్వారా దరఖాస్తు




**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** కొయ్యలగూడెం మండల పరిషత్ కార్యాలయంకు గత 5 సంవత్సరాలు గా వచ్చిన నిధులు,వాటితో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు లిఖిత పూర్వకంగా తెలిపాలని కోరుతూ గవరవరం గ్రామానికి చెందిన బిరుదుగడ్డ ప్రేమ్ కుమార్ సమాచార హక్కు చట్ట ద్వారా దరఖాస్తు చేసుకున్నారు.అలాగే 2022 నుంచి 2023 నవంబరు వరకూ మండల పరిషత్ కంటినెంట్ లేదా క్రాంట్రాక్టు ఉద్యోగాల నియామక వివరాలను,వారికి చెల్లించిన జీత భత్యాల వివరాలను తెలియపర్చాలని కోరారు. గత 5 సం.రాల్లో గవరవరం పంచాయతీలో మండల పరిషత్ ద్వారా మంజూరైన నిధులు వాటితో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను అందుకు సంబంధించి మండల పరిషత్ తీర్మానాలను ఇవ్వాలని ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. 2005 సమాచార హక్కు చట్టం ప్రకారం తాను ఈ దరఖాస్తును చేస్తున్నట్లు తెలిపారు. తాను ఈ నెల 7వ తేదీన దరఖాస్తును ఎంపీడీఓకు పంపినట్లు తెలిపారు.ఈ విషయంపై ఎంపీడీఓ కిరణ్ కుమార్ ను వివరణ కోరగా, దరఖాస్తు అందిందని, గడువు లోగా సమాచారంను దరఖాస్తుదారుకు పంపుతామని తెలిపారు.

దరఖాస్తుదారుని తల్లి ప్రస్తుతం మండల పరిషత్ పాలకవర్గంలో గవరవరం గ్రామం నుంచి ఎంపీటీసీగా ఉన్నారని,ఎంపీడీఓ చెప్పారు.అన్ని వివరాలను గవరవరం ఎంపీటీసీకి సంబంధించి, ఆమెపై వచ్చిన ఆరోపణలు కూడా విచారణ చేయించవలసి ఉంటుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొనడం గమనార్హం.

# ఆర్టీసీ సేవల విస్తరణ, ప్రయాణికులకు సౌకర్యాలపై సమీక్ష





**– సమావేశానికి హాజరైన రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు**

**విజయవాడ / ఏలూరు,మేజర్ న్యూస్:** ఆర్టీసీ సేవల విస్తరణ, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందింపు, ఉద్యోగుల సంక్షేమం, ఆదాయ మార్గాల పెంపు తదితర అంశాలపై మంగళవారం విజయవాడ ఆర్టీసీ హౌస్ (ప్రధాన కార్యాలయంలో) ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్, కృష్ణ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ రావు అధ్యక్షతన బోర్డు మీటింగ్ నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, జోనల్ చైర్మన్లు రెడ్డి అప్పల నాయుడు (విజయవాడ జోన్), సురేష్ రెడ్డి (నెల్లూరు జోన్), పూల నాగరాజు (కడప జోన్), ఆర్టీసీ డైరెక్టర్లు జె. నివాస్,మీనా ముకేష్ కుమార్ , జి.వి. రవివర్మ, ఎన్.సుధాకర్ రావు లక్ష్మీ నారాయణ మిశ్రా, భాను ప్రతాప్ సింగ్ భదోరియా తదితరులు పాల్గొన్నారు. ఏపీఎస్ ఆర్టీసీని ఆర్థికంగా సమర్థవంతంగా మారుస్తూ, సామాన్య ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కొనకళ్ళ నారాయణ రావు తెలిపారు. గత ప్రభుత్వంలో పాలక మండలి తీసుకున్న నిర్ణయాలను సమీక్షించడంతో పాటు ప్రస్తుత ప్రభుత్వంలో తీసుకోవాల్సిన భవిష్యత్తు కార్యక్రమాలపై బోర్డు సమావేశంలో చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

**– ఉద్యోగ నియామకాలు చేపట్టాలి –**

ఆర్టీసీలోని వివిధ కేటగిరీలో ఉన్న 9 వేల పైచిలుకు ఖాళీలను భర్తీ చేసేలా పాలక మండలి ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నారు. ఆర్టీసీ లో నిలిపేసిన కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఆర్టీసీ లో ఆర్టీసీ కార్మికులకు వచ్చే పెన్షన్ వల్ల బయట పెన్షన్ రావడం లేదు. దీని మీద కూడా ప్రభుత్వానికి సిఫారసు చేశాము. ఆర్టీసీ కీ కొత్త భవనాలు ఏర్పాటుకు బోర్డు ఆమోదం తెలిపింది.

విజిలెన్స్ అనేది ఆర్టీసీలో చాలా అవసరం.భవిష్యత్తులో కార్గో ఆర్టీసీలో కీలకం కానున్నాయి. చైర్మన్,వైస్ చైర్మన్,జోనల్ చైర్మన్లతో పాటు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బృందం వినతి పత్రం అందజేసింది. ఎస్.ఆర్, బీ.ఎస్,ఎస్.బీ.టి బకాయిల చెల్లింపు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల భద్రత తదితర 22 సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

## మాజీ ఎంపీ మురళీ మోహన్ కు అవార్డు జిల్లాకు గర్వకారణం

**– ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం**



**ఏలూరు,మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వంచే పద్మశ్రీ సత్కారం పొందిన సందర్భంగా ప్రముఖ సినీ నటుడు, నిర్మాత, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్‌కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఒక లేఖ విడుదల చేసిన ఎంపీ. నటుడిగా, నిర్మాతగా, ఐదు దశాబ్దాలకు పైగా నట ప్రస్థానం కొనసాగిస్తున్న తెలుగు సినీ దిగ్గజంగా, కళారంగానికి మురళీ మోహన్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయటం తెలుగు కళామతల్లికి దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. సినీ రంగంతో పాటు, రాజకీయ రంగంలో ప్రవేశించి రాజమండ్రి లోక్‌సభ సభ్యునిగా గతంలో మురళీ మోహన్ చేసిన సేవలను ఏలూరు ఎంపీ ప్రస్తుతించారు.ఆయనతోపాటు పద్మ అవార్డు పొందిన మరో నట దిగ్గజం రాజేంద్ర ప్రసాద్ గారికి, ఇతర తెలుగు ప్రముఖులకు కూడా ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు తెలిపారు.ముఖ్యంగా ఏలూరు జిల్లాకు చెందిన చాటపర్రు గ్రామ ముద్దుబిడ్డ అయిన మురళీ మోహన్ కు పద్మశ్రీ అవార్డు రావడం ఏలూరు లోక్‌సభ సభ్యుడిగా తనకు ఎంతో ఆనందం కలిగించిందన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు పెన్నుల పంపిణీ



**కొయ్యలగూడెం, మేజర్ న్యూస్** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళ ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి కొయ్యలగూడెంలోని హాస్టల్ విద్యార్థినులకు పెన్నులు,చాక్లెట్లు పంపిణీ చేశారు.విద్యార్థినులను తన ఇంటి వద్ద వారికి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ఆమె వివరించారు. వారికి రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## అవార్డులు బాధ్యతను మరింతగా పెంచుతాయి



**బుట్టాయిగూడెం : మేజర్ న్యూస్:** ఉత్తమ సేవలకు ఇచ్చిన అవార్డులు మన బాధ్యతను మరింతగా పెంచుతాయి. కష్టపడి పని చేస్తే అవార్డులు అవే వస్తాయని ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు గుర్రం గంగాధర్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో గ్రంథాలయ సహాయకులుగా పనిచేస్తున్న సున్నం వెంకటలక్ష్మి జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డు ఎంపికయ్యారు.ఈ అవార్డుని రిపబ్లిక్ డే రోజున జిల్లా పరిషత్ చైర్పర్సన్ గంటా పద్మశ్రీ చే అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో అవార్డు వెంకటలక్ష్మిని మంగళవారం ఘనంగా సన్మానించారు.

గంగాధర్ మాట్లాడుతూ వెంకటలక్ష్మి చేసినటువంటి విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కిందని ఆయన కొనియాడారు. కష్టపడి పని చేస్తే అవార్డులు అవే వస్తాయని ఆయన పేర్కొన్నారు. అవార్డులు మన బాధ్యతను మరింత పెంచుతాయని ఆయనఅయన తెలిపారు.పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,ఉపాధ్యాయులు విద్యార్థులు వెంకటలక్ష్మి సేవలను కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు మల్లవెల్లి గణేష్, మల్లం శ్రీను, రాజారావు, తిమోతి, మల్లయ్య,వసంతరావు, కనకదుర్గ, మంగతాయారు,చంద్రకళ మిగతా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇద్దరు యువ అధికారులకు ప్రశంసలు





**– అవార్డులు అందుకున్న తహసీల్దార్,ఎస్ఐ**

**భీమవరం/నరసాపురం,మేజర్‌న్యూస్ :** విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే ప్రజలు, ప్రభుత్వ అధికారులు నుండి ప్రశంసలు, అవార్డులు వస్తూ ఉంటాయి.ప్రజల నుండి ఏవైనా ఫిర్యాదులు వస్తే కాలయాపన చేయకుండా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే అధికారులు అతి తక్కువగా ఉంటారు.అటువంటి వారిలో నరసాపురం తాసిల్దారు ఐవివి సత్యనారాయణ ఒకరు అని మండలంలోని ప్రజలంతా చెబుతూ ఉంటారు. ఆయన దృష్టికి ఏ సమస్య వచ్చినా ఆ స్థాయిలో పరిష్కారం అయితే వెంటనే పరిష్కారం చేసేస్తారు. పరిధి దాటిపోతే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెంటనే సమస్యను అప్పగిస్తారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చే ఉత్తమ అధికారి అవార్డు ఆయన అందుకున్నారు. పట్టణ ఎస్సైగా పనిచేస్తూ క్రింది స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ అధికారులు, ప్రజల మన్ననలు పొందుతూ ఉన్న ఎస్ఐ ముత్యాలరావుకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని,సీల్డ్‌ను బహుకరించారు.వీరి ఇరువురికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు, ఇవ్వటం నియోజకవర్గ ప్రజల నుండి వేల సంఖ్యలో ప్రశంసలు జిల్లా ఉన్నతాధికారులకు వస్తున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి అద్నాన్ నయీమ్ అస్మి,కాపు కార్పొరేషన్‌చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, జెసి రాహుల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సబ్సిడీని 40 నుండి 75 శాతంకు పెంచాలి

**– మంత్రికి వినతి పత్రం అందజేసిన కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు**



**విజయవాడ / నరసాపురం,మేజర్ న్యూస్:** బీసీ సంక్షేమ శాఖ మంత్రియస్ సవిత మంగళవారం గొల్లపూడి బీసీ వెల్ఫేర్ భవనంలో బీసీ కార్పొరేషన్ల అధికారులు, చైర్మన్ లతో సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో మత్స్యకారుల ఎదుర్కొంటున్న సమస్యలను, వాటికి పరిష్కారాలను సమీక్ష చేసిన రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో తాను పర్యటించినప్పుడు మత్స్యకార సామాజిక వర్గాల నుండి వచ్చిన సమస్యలను వినతి పత్రం ద్వారా మంత్రికి వివరించారు. ముఖ్యంగా మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ప్రభుత్వం ఇచ్చే రుణ సబ్సిడీని 40శాతం నుండి 75శాతం కి పెంచాలని కోరారు. మత్స్యకార గ్రామాల్లో జెట్టీలు, ఫ్లాట్ ఫారమ్‌లు,నెట్ ల్యాండింగ్ సెంటర్లు,సముద్ర కోతను అరికట్టడానికి రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని విన్నవించారు.మత్స్యకారుల పిల్లల కోసం నాణ్యమైన విద్యను అందించేలా 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు మత్స్యకార ఇంగ్లీష్ మీడియం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరారు.మత్స్యకారుల ఆధీనంలో ఉన్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని,అలాగే మహిళా మత్స్యకారుల వ్యాపార అభివృద్ధికి ప్రత్యేక రుణాలు అందించాల ని కోరారు.ప్రకాశం జిల్లా, కొత్త పట్టణం గ్రామానికి చెందిన మత్స్యకారులు వారికి 20 హెచ్.పి. బోటు ఇంజన్లు ఇప్పించాలని కోరుతున్నాము మత్స్యకార సొసైటీలను బలోపేతం చేసి, అర్హులైన ప్రతి మత్స్యకారునికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పెద్దిరాజు మంత్రిని కోరారు. పరిశీలించిన మంత్రి సవిత సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## భక్తులతో పోటెత్తిన మద్ది ఆలయం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** గుర్వాయిగూడెం గ్రామం నందు శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దర్శనార్థం చుట్టు ప్రక్కల గ్రామాల నుండియే గాక సుదూర ప్రాంతముల నుండి అధిక సంఖ్యలో విచ్చేశారు. శ్రీ స్వామి వారి ఆలయం మంగళవారం చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కుబడులు తీర్చుకున్నారు.శ్రీ స్వామి వారికి అత్యంత ప్రీతీకరమైన తమలపాకులు (నాగవల్లీ దళములు)తో అష్టోత్తరం పూజలను, అన్నప్రాసనలు,వాహనం పూజలను ఆలయ అర్చకులచే నిర్వహించుకున్నారు. మంగళవారం శ్రీ స్వామి వారి దర్శనార్థం 3 గంటల వరకు విచ్చేసిన సుమారు 2,221 భక్తులకు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన సత్రం నందు అన్నప్రసాద వితరణ జరిగింది.శ్రీ స్వామి వారి దేవస్థానంకు వివిధ సేవల రూపేణా రూ.2,07,755లు ఆదాయం వచ్చింది.శ్రీ స్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యములూ కలుగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ సహాయ కమీషనరు,కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి చందన తెలిపారు.

# అసత్యాలు మానుకోవాలి

**– దళిత మహిళా సర్పంచ్‌పై**
**ఆరోపణలు తగవు : దిడ్ల మణి వజ్రం**




**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** మండలంలో శివదేవుని చిక్కాలలో పంచాయతీకి చెందిన 18 సెంట్లు ఆక్రమణ జరిగినట్టు ఒక చానల్లో వార్త రావడంపై గ్రామ సర్పంచ్ దిడ్ల మణి వజ్రంతీవ్రంగా ఖండించారు,ఆర్ఎస్ నెంబర్ 127లో రెండు ఎకరాల 99 సెంట్లు చెరువుగా ఉందని మిగిలిన 18 సెంట్లు భూమి కొబ్బరి చెట్లతో పంచాయతీ ఆధీనంలోనే ఉందని ఆమె తెలిపారు, తరచూ మహిళ దళిత సర్పంచ్ అయినా తనను బోర్డు నెంబర్ పినిశెట్టి రామాంజనేయులు చిన్న చూపుగా చూడడం, లేనిపోని ఆరోపణలు చేయడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేస్తారు,సొసైటీ అధ్యక్షులు వడ్డే సోమశేఖర్ మాట్లాడుతూ కోటిపల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి సుభిక్షంగా ఉన్న గ్రామాన్ని చిన్నాభిన్నం చేయాలని సంకల్పంతో పై అధికారులకు ఫిర్యాదులు చేయడం మీడియాను ఆశ్రయించి తప్పుడు కథనాలను ప్రచురించడంపై ధ్వజమెత్తారు వడ్డే వారి కుటుంబం స్కూలుకు స్థలం దానం చేశారని,ఒకరు సొమ్ము కాజేసే సంస్కృతి తమకు లేదని కోటిపల్లి శ్రీనివాసు అనే వ్యక్తి గ్రామ విడిచి వేరే చోట ఉంటున్నారని ఆయనకున్న స్థలానికి దారి లేకపోవడంతో ప్రభుత్వానికి ఇచ్చిన స్కూలు కాంపౌండ్ నుండి దారి ఇవ్వాలని గతంలో కోరారని అది సాధ్యపడదని చెప్పడంతో ఇటువంటి లేనిపోని ఆరోపణ చేస్తున్నారని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సిర్ర అజయ్ బాబు, మాట్లాడుతూ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను ఈ విషయంలో పే రు ప్రస్తావించడం సబబు కాదని అన్నారు,సాధనాల ఉదయ భాస్కర్ మాట్లాడుతూ భూమి పంచాయతీ ఆధీనంలోనే ఉందని అన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన విప్ నాయకర్



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని యర్రంశెట్టివారిపాలెంలో గ్రామంలో మంగళవారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఆయుష్ హాస్పిటల్ 22 లక్షల రూపాయలు,స్మశాన వాటిక 20 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా హాజరైనఎమ్మెల్యే నాయకర్, దేశం ఇంచార్జ్ పొత్తూరి రామరాజులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ యర్రం శెట్టి నాగ ముత్యమాంబ, బాబులు అతిథులకు సాలువాలు కప్పి సత్కరించారు. గ్రామస్తులు ఎమ్మెల్యే నాయకర్ కు పలు సమస్యలు చెప్పడం జరిగినది. అధికారులను పిలిచి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. శంకుస్థాపన చేసిన పనులు వెంటనే ప్రారంభించాలని నాణ్యతతో కూడా పని చేయించాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఎర్రం శెట్టి బాబులు ఎంపీటీసీ ఆకన శ్రీదేవి చంద్రశేఖర వైస్ సర్పంచ్ తలగం శెట్టి శ్రీదేవి వాసు కోటిపల్లి వెంకటేశ్వరరావు ఇంజనీరింగ్ అధికారులు జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనవాణి ప్రతి దరఖాస్తు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా వినడమే జనసేన పార్టీ లక్ష్యం. జనవాణి వంటి కార్యక్రమాలు ప్రజలతో పాలనకు వారధిగా నిలుస్తాయి అన్నారు. ప్రతి అర్జీని బాధ్యతగా పరిశీలించి, న్యాయబద్ధమైన పరిష్కారం అందించేలా కృషి చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బోడపాటి శివదత్ తిరుపతి అనూష, లీగల్ సెల్ ప్రతినిధి కొప్పెర నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మామిడి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



**చాట్రాయి,మేజర్ న్యూస్,** ప్రస్తుత తరుణంలో మామిడి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యాన శాఖ అధికారి ఆర్ హేమ సూచించారు. మంగళ వారం మండలంలోని చాట్రాయి, చిత్తపురు, తుమ్మగూడెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హేమ మామిడి తోటలను పరిశీలించారు. మండలంలో 3400 ఎకరాలలో మామిడి పంట సాగులో ఉన్నట్లు తెలిపారు. ఇందులో 95శాతం తోటలు పూత రావటం జరిగిందని పేర్కొన్నారు. మామిడి పూత పిందె కట్టి నిలవడానికి, పిందెలు బఠాణి గింజ సైజులో ఉన్నప్పుడు 15 నుంచి 20 రోజుల వ్యవధిలో నీటి తడులు ఇవ్వాలన్నారు. కాయ పెరిగే దశలో 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.

# 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలి

- కూటమి ప్రభుత్వం,డిప్యూటీ సీఎం పవన్ ఇచ్చిన హామిలు అమలు చేయాలి




ఏలూరు,మేజర్ న్యూస్: భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డును. పునర్దించాలని,ఫిబ్రవరి 12వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెలో. పాల్గొని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునర్దించాలని. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారపల్లి రమణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు కార్యాలయంలో యర్ర రాంబాబు అధ్యక్షతన జరిగిన. భవన నిర్మాణ కార్మికులు జిల్లా కమిటీ సమావేశంలో రమణారావు మాట్లాడుతూ 30 లక్షల భవన నిర్మాణ కార్మికులు కుటుంబాలు.

ఎన్నికలలో హామీలు ఇచ్చి నమ్మించి ఓట్లు వేసుకుని కూటమి ప్రభుత్వం అధి కారం లోకి వచ్చి 20 నెలల కావస్తున్నా. నేటి వరకు పట్టించుక లేదని ఎన్నికల హామీలు అమలు చేయమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ .కలిసినప్పటికీ. ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు.అధ్యక్షులు ఎర్ర రాంబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఎన్నికల సభలో మాట్లాడుతూ సంక్షేమ బోటికి కోటి రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చిఇచ్చిన హామీని తుంగలో తొక్కి. కార్పొరేటలకు లాభాలు కట్టబెట్టడం కోసం. కార్మిక వ్యతిరేక విధానాలకు కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో చిట్టిబో మ్మ కొండలరావు. శీర అప్పారావు. ఆది కృష్ణ. తానంకి రాజు. కే.నాగరాజు. తదితరులు పాల్గొని మాట్లాడారు.

# మధ్యవర్తిత్వంపై జరిగే శిక్షణ తరగతులు వినియోగించుకోవాలి

- న్యాయవాదులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి సూచనలు




ఏలూరు,మేజర్ న్యూస్: జాతీయ న్యాయసేవాధికార సంస్థ న్యూఢిల్లీ ,రాష్ట్రన్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణం నందు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి జ్యోతి ప్రజ్వలన చేసి న్యాయవిజ్ఞాన సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలోని ఎంపిక చేసిన న్యాయవాదులకు 40 గంటలు 5 రోజులపాటు అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ నెల 31వ తేదీ వరకు మధ్యవర్తిత్వంపై శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు.శిక్షణ ఇవ్వడానికి తమిళనాడు హైకోర్టుకు చెందిన మిస్ ఆర్.విజయ కమల,మిస్ సత్యరావులను గౌరవ జాతీయ న్యాయసేవాధికార సంస్థ ప్రతిపాదించారని వారి ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. న్యాయవాదులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని మరింత నైపుణ్యాన్ని పెంపొందించికుని, కక్షిదారులకు సత్వర న్యాయాన్ని అందించడానికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా జడ్జి యు.ఇందిరా ప్రియదర్శిని, పర్మినెంటులోక్ అదాలత్ చైర్పర్సన్ ఏ.మేరీ గ్రేస్ కుమారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు కొనే సీతారాం, ట్రైనర్ మిస్ ఆర్.విజయ్ కమల, సత్య రావులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



వాసవి పెనుగొండ,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ పెనుగొండ (ఆచంట) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికి ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న బాలికలు ఫిబ్రవరి 19 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎన్.సుభాషిని తెలిపారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న 6,7,8,9,10 తరగతులలో విద్యను అభ్యసించేందుకు అర్హులైన బాలికలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇంటర్ ప్రవేశాలకు కూడా ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్లో apbragcet. apcfss.in అనే వెబ్సైట్లో అప్లై చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9505642277 నెంబర్లో సంప్రదించాలని కోరారు.

# ఘనంగా వైసిపి ఇన్చార్జి పివిఎల్ పుట్టినరోజు వేడుకలు



ఉండి,మేజర్ న్యూస్: ఉండి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు జన్మదిన వేడుకలు పివిఎల్ క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముందుగా భారీ కేకును పివిఎల్ కట్ చేశారు కేకును ఒకరికొకరు తినిపించుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పివిఎల్కు నాయకులంతా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కవూరు శ్రీనివాస్ పివిఎల్ కు పుష్పగుచ్ఛం అందజేసి అనంతరం కేకు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పుప్పాల బ్రదర్స్ గజమాలతో పివిఎల్ ను సత్కరించారు అనంతరం ఎమ్మెల్సీ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఉండి నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ప్రజలు జగన్ మళ్ళీ సీఎం కావాలని బలంగా కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ చిన్నమిల్లి వెంకటరాయుడు ఎంపీపీలు కటారి జయలక్ష్మి, ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు జడ్పిటిసి ఎండగండి శ్రీను రాజు, మండల పార్టీ అధ్యక్షులు నంద్యాల లక్ష్మి సీతారామయ్య, అంబటి రమేష్, పిఆర్ కె ఆంజనేయరాజు, గణేషన్ రాంబాబు,చల్ల బోయిన పాపారావు పార్టీ నాయకులు వేగేశ్న జయ రామకృష్ణారాజు మంతెన వెంకట సునీల్ వర్మ సాగిరాజు హరివర్మ పెనుమచ్చ ప్రసాద్ రాజు బిదురు గద్ద రమేష్ బాబు, గుల్లిపల్లి అచ్చారావు, సుందర్ కుమార్, బడుగు బాలాజీ, ఏడిద వెంకటేశ్వరరావు, తదితర నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# భార్య జ్ఞాపకార్థం కళా వేదిక నిర్మించిన భర్త



నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని యర్రం శెట్టి వారి పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కోళ్ల పర్తి శ్రీనివాస్ తన భార్య సుజాత జ్ఞాపకార్థం హై స్కూలులో కళావేదిక నిర్మించారు. ఇటీవల శ్రీనివాస్ భార్య మృతి చెందటంతో తాను పనిచేస్తున్న పాఠశాలలో ఏదైనా ఒక మంచి పని చేయాలని అనుకున్నారు. సుమారు రెండు లక్షల రూపాయలు సొంత నిధులతో వేదిక నిర్మించటం పట్ల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ను పలువురు ప్రశంసిస్తున్నారు. మంగళవారంతఈ కళా వేదిక ను గ్రామ సర్పంచ్ వై యస్ నాగముత్యమాంబ, బాబులు ప్రారంభించారు. ఈ సందర్భంలో నాగ ముచ్చమాంబ మాట్లాడుతూ హై స్కూలు పిల్లలు విద్యలో కార్పొరేట్ స్కూల్స్ నుంచి గత సంవత్సరం మార్కులు రావడం జరిగిందని ఈ సంవత్సరం కూడా మంచి ఉత్తీర్ణత సాధించాలని దీనికి కారణం ఉపాధ్యాయులు కృషి ఎంతైనా ఉందని ఆమె స్కూలు ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూలు విద్యార్థి విద్యార్థులు కళా ప్రదర్శనప ప్రజలను ఆకట్టుకున్నది ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం కాలపర్తి శ్రీనివాసరావు,వైయస్ సర్పంచ్ తలంచర్ శ్రీదేవి వాసు,సత్య నారాయణ, స్కూల్ కమిటీ చైర్మన్ కోనపు రెడ్డి గోపాలకృష్ణ తదితరులుపాల్గొన్నారు.

# వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ పత్రిక ప్రకటన



ఏలూరు,మేజర్ న్యూస్ : మండల విద్యాశాఖ అధికారి – 2 అరుణ్ కుమార్కి జిల్లా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ చే అవార్డు స్వీకరించిన సందర్భంగా సత్కరం జరిగింది. వారిని వైయస్సార్ టీచర్స్ అసోసి యేషన్ రాష్ట్ర నాయ కులు గెద్దం సుధీర్,జిల్లా అధ్యక్షులు వి రామ్మోహ(న్)రావు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ జోసెఫ్ ఘనంగా సత్కరించారు.

# చిన్నారులకు వివిధ అంశాలపై పోటీలు



నూజివీడు,మేజర్ న్యూస్ : మండలంలోని అన్నవరం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షి కోత్సవాన్ని పురస్క రించుకొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం నాడు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు.విద్యార్థులకు ఆటల పోటీలు, పాటల పోటీలు, డ్యాన్స్ పోటీలు, ఎకడమిక్ సబ్జెక్ట్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, పద్యాల పోటీలు, లెక్కల ఎక్కాల పోటీలు, వక్తృత్వము, క్విజ్ నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయకుమారి తెలిపారు.సబ్ జూనియర్ 50 మీటర్ల పరుగుపందెంలో ఒకటి, రెండవ తరగతి లో ప్రథమ బహుమతి మైథిలీ, ద్వితీయ బహుమతి మురళీమణి కంఠ, మూడవ తరగతి నెరుసు కళ్యాణి, మనోజ్.నాల్గవ తరగతి రోహిత్, అవంతిక.ఐదవ తరగతిలో మోక్షిత, కిరణ్ బహుమతులుసాధించారు.ఎకడమిక్ విభాగంలో భార్గవి, కౌసిక్, రెండవ తరగతిలో లాస్యశ్రీ, మురళీ మణికంఠ, మూడవ తరగతిలో నిత్య, తనుశ్రీ నాల్గవ తరగతి అలైఖ్య, రోహిత్.ఐదవ తరగతిలో మోక్షిత, తేజశ్రీ.వకృత్వ పోటీల్లో లాస్యశ్రీ.జనరల్ నాలెడ్జిలో మోక్షిత బహుమతులు అందు కున్నారు.జూనియర్ బాలుర కబడ్డీ విన్నర్స్ గా కపిల్ దేవ్ టీమ్, రన్నర్స్ గా గవాస్కర్ టీమ్ విజయం సాధించారు. సీనియర్ బాలుర కబడ్డి టీమ్ విన్నర్స్గా విరాట్ కోహ్లి టీమ్, రన్నర్స్గా టెండూల్కర్ టీమ్ విజయం సాధించారు. జూనియర్ బాలికల కబడ్డి విన్నర్స్గా కోనేరుహంపి టీమ్, రన్నర్స్ గాపి.టి.ఉష టీమ్ విజయం సాధించారు. సీనియర్ బాలికల టీమ్ విన్నర్స్గా స్మృతిమందాన టీమ్ రన్నర్స్గా కరణంమల్లేశ్వరి టీమ్ విజయం సాధించారని ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి వివరించారు.

# సిఎస్‌టిఎస్ విద్యార్థినికి జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో తృతీయ స్థానం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : స్థానిక ఛత్రపతి శివాజీ త్రి శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విద్యార్థిని కె.భానుశ్రీ కి జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ అభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ వారు నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో తృతీయ స్థానం పొంది జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ చే బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డా.ఎన్. ప్రసాద్ బాబు భానుశ్రీని అభినందిస్తూ మహిళలు అన్ని రంగాలలోనూ ముందుకు వెళ్లాలంటే విద్య ద్వారానే సాధ్యమవుతుందని కే భాను శ్రీ జిల్లాస్థాయి పోటీలలో పాల్గొనటం ఇది రెండవసారి అని విద్యార్థులు చదువుతోపాటు కొన్ని అంశాలలో ప్రతిభను కనబరుస్తున్నారని అలాంటి ప్రతిభ ఉన్న విద్యార్థులు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి వరకు వెళ్లటానికి అవకాశాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిత విభాగ అధిపతి సిహెచ్. రమాదేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా మహిళలు వివిధ రంగాలలో ప్రావీణ్యం చూపిస్తున్నారని ఉన్నత శిఖరాల వైపు ముందంజ వేయాలంటే విద్య ద్వారా అనేక విషయాలు తెలుసుకుంటూ మనకు నచ్చిన రంగంలో అభివృద్ధికి పాటుపడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి. శ్రీనివాసరావు, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డా. ఎం. మధు, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జిలకర్రగూడెం హైస్కూల్లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



కామవరపుకోట,మేజర్ న్యూస్ : మండలంలోని గుంటుపల్లి పంచా యతీ జిలకర్రగూడెం హైస్కూల్లో స్థానిక సర్పంచ్ గోరింకదాసు ఆర్థిక సహాయంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తిని ఈ తరం విద్యార్థులు అందరూ తెలుసుకోవాలన్న లక్ష్యంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్టు సర్పంచ్ దాసు తెలిపారు. కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది



వాసవి పెనుగొండ,మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరుకు ఓర్వలేక వైసీపీ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేస్తున్న తీరు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని పెనుగొండ టీడీపీ పార్టీ ఆఫీస్ నందు జరిగిన మండలస్థాయి సర్వ సభ్య సమావేశంలో మండల అధ్యక్షుడు లోకేష్ అన్నారు. స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ గ్రామస్థాయి సమావేశాలలో పార్టీలతో సంబంధం లేకుండా ప్రజాప్రతినిధులను ముందుంచి కార్యక్రమాలు నడుపుతున్న విషయం మీకు కనబడదా అని ఎద్దేవా చేశారు.

మండల టీడీపీ కార్యదర్శి ఉప్పలపాటి చంటి మాట్లాడుతూ ఒంటరి మహిళలకు కొత్త పెన్షన్లు ఇవ్వాలని,అన్నదాత సుఖీభవ పథకం కౌలు రైతులకు వర్తింపజేయాలని కౌలు రైతుల విన్నపంగా తెలిపారు.ఏఎంసి చైర్మన్ బడేటి బ్రహ్మాజీ మాట్లాడుతూ రైతులకు 48 గంటల్లో ధాన్యం డబ్బులు చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానిదని,పుంత రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.కార్యక్రమంలో గ్రామస్థాయి అధ్యక్షులు,కార్యదర్శులు ,తెలుగు మహిళలు అనుబంధ కమిటీల ప్రతినిధులు ,ప్రజాప్రతినిధుల ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## పేదరిక నిర్మూల కోసం పనిచేస్తున్న ఎన్డీఏ కూటమి : ఎమ్మెల్యే ధర్మరాజు



ఉంగుటూరు,మేజర్ న్యూస్ : పేదరిక నిర్మూలన కోసం ఎన్డీఏ కూటమి పనిచేస్తుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు.ఉంగుటూరు మండలం నల్లమాడు చెందిన దివ్యాంగురాలు జలాది లక్ష్మీ కుటుంబాన్ని ఉంగుటూరులోని గ్రీన్ ఏషియా ఇంపెక్స్ పరిశ్రమ అధినేత పసుపులేటి వెంకట రామారావు పీ4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో దత్తత తీసుకోవడం పాఠకులకు తెలిసిందే. అసంపూర్తిగా నిలిచిపోయిన లక్ష్మీ ఇల్లుని పూర్తి చేస్తున్నారు. ఈ పనులను ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. లక్ష్మి జీవనోపాధి కోసం పెరటి కోళ్ల పెంపకం యూనిట్ ను మంజూరు ఎమ్మెల్యే ధర్మరాజు ఆదేశించారు. కార్యక్రమంలో ఉంగుటూరు ఏఎంసీ చైర్మన్ సూరత్తుల జ్యోతి అయ్యప్ప, బిజెపి నాయకులు నర్సి సోమేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు వేమూరి సుధీర్, పాతూరి విజయ్ కుమార్, పాతూరి నాని, సింగులూరి రామకృష్ణ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి అడవి బాట పట్టిందా ? - ఆవులు,దూడలపై దాడి

బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్: ఏజెన్సీ ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పెద్దపులి పక్క మండలాన్ని పలకరించి మళ్లీ ఏజెన్సీలో అడుగుపెట్టింది. మూడు రోజులు బుట్టాయిగూడెం మండలంలో ప్రజలను హడలెత్తించిన పెద్దపులి రెండు రోజులు పాటు కొయ్యలగూడెం మండలంలోని బిల్లిమిల్లి, చంద్రయి గూడెం దిప్పకాయల పాడు గ్రామ ప్రజలను వణికించింది.ఆ గ్రామాల్లోని దూడపై దాడి చేసింది. సోమవారం రాత్రి బుట్టాయిగూడెం మండలంలోని కండ్రిక గూడెం, మేరకగూడెం గ్రామాల్లోని దూడలపై దాడి చేసింది. కామయ్య కుంట సమీపంలోని లంకపల్లి గ్రామంలోకి ప్రవేశించి అక్కడనుండి అటవీ ప్రాంతం వైపు వెళ్ళినట్లు అటవీశాఖ సిబ్బంది పాదముద్రలను గుర్తించారు. పెద్దపులి అడవిలోకి వెళ్లిపోయిందా లేక మళ్ళీ వెనక్కి వస్తుందా అనే అనుమానాలు వస్తున్నాయి. ఏ రోజు ఏం జరుగుతుం దోనని ఏజెన్సీ ప్రాంత ప్రజలు బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతు న్నారు. పొలాల్లో పనులు చేసుకోవడానికి



కూలి పనులకు వెళ్లడానికిభయాందోళనకు గురవుతు న్నారు. ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట ఆవులపై గాని దూడలపై గాని దాడి చేస్తూనే ఉంది.

తిరిగినచోట తిరగకుండా వేరే ప్రాంతాల వైపు సంచరిస్తుంది. అటవీ శాఖ సిబ్బంది ట్రాప్ కెమెరాలతో కాలం వెళ్లదీస్తున్నారే తప్ప పులిని పట్టుకోవడంలో తీవ్ర వైఫల్యం చెందుతున్నారని ప్రజల నుండి విమర్శలు ఎక్కువగానే వస్తున్నాయి. మనుషులపై దాడి చేస్తేనే గాని ప్రభుత్వం గానీ అటవీ శాఖ గాని స్పందించేటట్లు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న ఉపయోగం లేదంటూ ప్రజలు మండిపడుతున్నారు.అధికారికంగా అనుమతులు వచ్చేంతవరకు చేసేదేమీ లేదని అటవీ శాఖ సిబ్బంది చెబుతున్నట్లు చెబుతున్నారని మరి ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పులిని పట్టుకొని ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజల భయాన్ని పోగొట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పేర్ని నాని పై బిఎస్సార్ ఫైర్

– మంత్రి పార్థ సారథి పై విమర్శలు చేయడం హేయమైన చర్య



కైకలూరు,మేజర్ న్యూస్, వైసిపి నేత, మాజీ మంత్రి పేర్ని నాని పై జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుబోయిన శ్రీనివాసరావు (బిఎస్సార్) మంగళవారం ఓ ప్రకటనలో ఫైర్ అయ్యారు. ఇటీవల చాట్రాయి మండలంలో జరిగిన ఓ సభలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జనాలకు కనపడకుండా మెరుపు పర్యటన చేస్తున్నారని పేర్ని నాని విమర్శలు చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రజా క్షేత్రంలో మంత్రి పార్థసారథి కి మంచి స్థానం ఉందని గుర్తు చేశారు. ఇప్పటికీ నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది ఎటువంటి అవినీతి మచ్చలు లేకుండా ప్రజా క్షేత్రంలో కొనసాగుతున్నారని బిఎస్సార్ ధీమా వ్యక్తం చేశారు. అటువంటి వ్యక్తిపై అవాకులు చవాకులు పేలితే సహి ంచేది లేదన్నారు. అదే విధంగా బీసీ నాయకులైన మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్ లపై నోటికిష్టం వచ్చినట్లు పేర్ని నాని ఆరోపణలు చేయడం సరికాదన్నారు.పట్టాదార్ పాస్ పుస్తకాల జారీపై మాజీ మంత్రి పేర్ని నాని కూటమి ప్రభుత్వంపై చేసిన విమర్శలను కూడా ఖండించారు.రాజకీయంగా ప్రజలు తిరస్కరించడంతో మతిస్థిమితం కోల్పోయిన నాని కమెడియన్ లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

## ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు రైస్ మిల్లర్లు పాటించాలి

– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



ఉండి,మేజర్ న్యూస్ : ఉండి మండలం చెరుకువాడ గ్రామంలో ఉన్న రామాంజనేయ రైస్ మిల్లును మంగళవారం జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మిల్లులో ఉన్న ధాన్యం నిల్వలను ఎ అండ్ బి రిజిస్టర్ల నిల్వలతో సరి చూడగా తేడాలు లేనట్లుగా గుర్తించారు. అదేవిధంగా మిల్లు తనిఖీలు చేయుటకు ప్రత్యేకంగా తయారుచేసిన మొబైల్ అప్లికేషన్‌ని కూడా పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని రైస్ మిల్లుల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్నారు. అక్రమ నిల్వలు, తక్కువ తూకం వంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదన్నారు.ఈ తనిఖీలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎన్.సరోజ, సరఫరాల జిల్లా మేనేజర్ ఎం.డి ఇబ్రహీం, ఏఎస్‌ఓ ఎం.రవిశంకర్,తహసిల్దార్ నాగార్జున. సి.ఎస్.డి.టి, ఉన్నారు.

## ప్రైమరీ పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : స్థానిక 6వ వార్డులో ఉన్న ప్రైమరీ స్కూల్లో ఆ పాఠశాలకు అవసరమైన సుమారు పదివేల రూపాయలు విలువగల మైక్ సెట్ ను అందించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాతృత్వ హృదయులు పరిమి సత్తి పండు.పాఠశాలలో మైక్ సెట్ అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు పట్టణ పెద్దలు గుమ్మడి ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా సత్తిపండుతో మాట్లాడి తక్షణం మైక్ సెట్‌ని ఏర్పాటు చేసినందుకు పాఠశాల ఉపాధ్యాయులందరూ గుమ్మడి ప్రసాద్‌కి అలాగే మైక్ సెట్ ను బహూకరించిన పరిమి సత్తిపం డుకి పాఠశాల చైర్పర్సన్ బుద్ధ దేవకి ,ఉపాధ్యాయులందరూ వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 6,7,8 వార్డుల నాయకులు షేక్ యాకూబ్,తోట కృపావరం, మన్యం దుర్గారావు,శీలం గోపి ప్రసాద్,సయ్యద్ అన్వర్, తమ్మినీడు రామకృష్ణ,మోటేపల్లి సురేష్, కొత్తూరి బోసు,దిరిసిపాము ప్రసాద్, దుద్దే దుర్గారావు,ముప్పిడి విష్ణు, దోసూరి సుబ్బు,శీలం సతీష్, ఈనూస్,మద్దిపాటి ఉదయ్ పాల్గొన్నారు.

# పడమర వీధి అమ్మవార్ల జాతరకు ముందస్తు ప్రణాళికలు





**– 1,2 తేదీలలో లక్షలాది మంది తరలి వచ్చే అవకాశం**

**– వివిధ రాష్ట్రాల నుండి వస్తున్న 69 చిత్ర విచిత్ర వేషాలతో భారీ ఊరేగింపు**

**ఏలూరు,మేజర్ న్యూస్:** లక్షలాది మంది తరలివచ్చే పడమర వీధి అమ్మవార్ల జాతరకు కమిటీ వారు చేసిన ముందస్తు ప్రణాళికలు,ఏర్పాట్లు తెలుసుకొని కుంభం పోయడం,కొర్ల బండి ఊరేగింపు జరిగే ప్రాంతాలు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ఆదేశాలతో నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు మున్సిపల్ అధికారులతో కలిసి మంగళవారం జాతర మేడల వద్దకు వెళ్లి అక్కడ చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ పడమర వీధి అమ్మవార్ల జాతర ముగింపు సందర్భంగా ఫిబ్రవరి 1వ తేదీన కుంభం పోయుట,2వ తేదీన కొర్ల బండి ఊరేగింపు జరగనుందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో 21 డివిజన్లు కలుపుకొని జరిగే పడమర వీధి జాతరకు ఇతర రాష్ట్రాల నుండి ఇతర జిల్లాల నుండి లక్షలాది మంది జనం తరలివస్తారని కమిటీ వారి అంచనా అన్నారు.అయితే కుంభం పోసే రోజు మేడలు వద్దకు వచ్చే భక్తులకు కావలసిన సౌకర్యాలు,కొర్ల బండి ఊరేగింపు జరిగే ప్రాంతాల్లో కావలసిన సౌకర్యాలు కమిటీ అధ్యక్షులు చోడే బాలుని అడిగి తెలుసుకున్నామన్నారు వారు కోరిన మేరకు 3 ప్రాంతాల్లో ఎలక్ట్రిసిటీ ట్రాన్స్ఫార్మర్ల వద్ద తడికలతో రక్షణ కల్పించాలని,కల్వర్టుల వద్ద కార్నర్స్‌లో డ్రైనేజీలపై సిమెంట్ బిళ్లలు ఏర్పాటు చేయాలని,రోడ్లు ప్యాచ్ వర్క్‌లు చేయాలని, అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నుండి డ్రైనేజీ వాటర్ బయటకు రాకుండా ఎప్పటికప్పుడే చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. వీధిలైట్లు, రెండుపూటలు మంచినీరు కుళాయిల ద్వారా అరగంట సేపు ఎక్కువ సమయం ఇవ్వాలని ఆదేశించామని ఎస్ఎంఆర్ పెదబాబు తెలిపారు. శానిటేషన్ సిబ్బంది రెండు రోజులు పూర్తిగా అక్కడే ఉండి శానిటేషన్ విధులు నిర్వహిస్తారన్నారు. అవసరమైన అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించామని ఎస్ఎంఆర్ పెదబాబు తెలిపారు.జాతర కమిటీ మాజీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం,కమిటీ అధ్యక్షులు చోడే బాలు మాట్లాడుతూ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు జాతర తేదీ ప్రకటించిన నాటి నుండి కొర్ల బండి ఊరేగింపు వరకు వారిరువురు అందిస్తున్న సహాయ సహకారాలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.1వ తేదీ ఆదివారం తెల్లవారుజామున 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కుంభం పోయుటకు భక్తులకు అవకాశం కల్పించామన్నారు. 2 వ తేదీ సోమవారం ఉదయం 8.30 గంటలకు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య-మీనా దంపతులు,నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు కొర్ల బండి ఊరేగింపు ప్రారంభిస్తారని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి తీసుకువస్తున్న 69 చిత్ర విచిత్ర వేషాలతో, భారీగా మందు గుండు సామాగ్రి కాల్చుతూ ఉదయం 8.30 గంటలకు ప్రారంభమైన ఊరేగింపు సాయంత్రం 6 గంటలకు గాంధీ మైదాన వద్దకు చేరుకుంటారని తెలిపారు.అక్కడనుండి కొర్ల బండి మాత్రమే జీవన్జీ రోడ్డు మీదుగా పాత బస్టాండ్ మినీ బైపాస్ రోడ్డు మీదుగా పాలగూడెం వంతెన వద్ద కొర్ల బండి పొలిమేర దాటిస్తామని వారు తెలిపారు.అదేవిధంగా భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు,మంచినీళ్లు, మెడికల్ టీంలు,అంబులెన్స్, ఫైర్ సిబ్బంది,మొబైల్ టాయిలెట్స్,భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జాతర కమిటీ అధ్యక్షులు బాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు వెంట మున్సిపల్ ఎం.ఈ సురేంద్రబాబు,ఏ.ఈ సాయి,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సూపర్వైజర్ ,దాసు,శానిటేషన్ ఇన్స్పెక్టర్ బత్తుల ఏడుకొండలు, పలువురు శానిటేషన్ మేస్త్రీలు జాతర కమిటీ సభ్యులు ఉన్నారు.

## జాతర మహోత్సవాలకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

**– ఎమ్మెల్యే బడేటి చంటి**



**ఏలూరు, మేజర్ న్యూస్:** చరిత్రకే తలమానికంగా నిలిచే స్థాయిలో జరిగిన ఎన్టీఆర్ పేట, తూర్పువీధి, దక్షిణపు వీధి, ఆదివారపు పేట, లక్ష్మీవారపు పేటల జాతర మహోత్సవాల నిర్వహణ కు సహకరించిన భక్తులకు,అన్ని శాఖల అధికారులకు,సిబ్బందికి టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే,జాతర కమిటీ గౌరవ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) కృతజ్ఞతలు తెలిపారు.జాతర ఊరేగింపు కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన భక్తులకు,కమిటీ సభ్యులకు,పోలీసు అధికారులకు, ఇతర శాఖల అధికారులకు,సిబ్బందికి,పారిశుద్ధ్య సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని అన్నారు.

## రాష్ట్ర గతిని మార్చిన యువగళం : ఎంపీ పుట్టా మహేష్



**ఏలూరు, మేజర్ న్యూస్:** యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజా చైతన్యమే లక్ష్యంగా యువగళం సాగిందని చెపుతూ, లోకేశ్‌తో కలిసి తాను కూడా పాదయాత్రతో నడిచిన రోజులను గుర్తుచేసుకున్నారు. 2023 జనవరి 27న కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల మేర కొనసాగింది.లోకేశ్ పాదయాత్ర నిర్వహించిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఈ యాత్ర విజయానికి నిదర్శనంగా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్‌కు ఎంపీ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ మోడల్ హైస్కూల్ కు రాష్ట్రస్థాయి గుర్తింపు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన మున్సిపల్ మోడల్ హైస్కూల్ రాష్ట్రస్థాయిలో అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ-2025 రేటింగ్‌'లో ఈ పాఠశాల రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది.విజయవాడలో జరిగిన గణతంత్ర వేడుకల సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడూరి సుధీర్, సమగ్ర శిక్షా రాష్ట్ర సంచాలకులు బి.శ్రీనివాసరావు చే ఈ ప్రతిష్ఠాత్మక ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పారిశుధ్యం,పచ్చదనం,పర్యావరణ పరిరక్షణలో పాఠశాల ప్రదర్శించిన అత్యుత్తమ పనితీరుకు గాను ఈ అవార్డు లభించింది.రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచిన ఈ పాఠశాల ఇప్పుడు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది.పాఠశాల హెచ్ఎం మేడూరి సుధీర్ ఉపాధ్యాయులు సింధు, మోహన్ కుమార్, రమేష్, చంద్ర శేఖర్ కృషితోనే నరసాపురం పేరు రాష్ట్ర స్థాయిలో మారుమోగిందని వారు కొనియాడారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా పాఠశాల విజయం సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

# నరసాపురంలో బ్యాంకు ఉద్యోగుల సమ్మె




**నరసాపురం,మేజర్ న్యూస్ :** యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు మంగళవారంసమ్మె చేశారు. వారానికి ఐదు రోజుల పని విధానం అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో నరసాపురం పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు మూతపడ్డాయి.ఈ సందర్భంగా ఎస్‌బిఐ ప్రధాన శాఖ ఎదుట ఉద్యోగులు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగ సంఘాలతో కుదిరిన ఒప్పందాలకు రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఆరోపించారు. ఈ నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగానే మరోసారి ఆందోళన చేపట్టినట్లు తెలిపారు.బ్యాంకుల సమ్మె కారణంగా ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికే ఆదివారం,సోమవారం సెలవులు కావడంతో వరుసగా బ్యాంకులు మూసి వేయబడటంతో ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు.

# మంత్రి లోకేష్ సారథ్యంలో యువతకు ఉపాధి అవకాశాలు

**– యువగళం పాదయాత్ర ద్వారా సమస్యలు తెలుసుకున్న అధినేత**



**తణుకు,మేజర్ న్యూస్:** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సుగమం అయ్యాయని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికీ మూడేళ్లు పూర్తయ్యాయని అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారంలోకి రాకముందు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల మేర చేసి రాష్ట్రంలోనే అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు అని చెప్పారు. ముఖ్యంగా రైతులు, మహిళలు,యువత, కార్మికులు సహాఅన్ని వర్గాల సమస్యలను తెలుసుకున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ధ్యేయంతో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకువచ్చి పరిశ్రమలు నెలకొల్పేందుకు తన వంతు కృషి చేస్తున్నారని చెప్పారు. గూగుల్ వంటి అంతర్జాతీయ బహుళ జాతి సంస్థలను రాష్ట్రంలో నెలకొల్పి ఎంతో మంది ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా లోకేష్ చేస్తున్న చర్యలు రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తున్నాయని చెప్పారు.